


# అప్పుడు జోక్యం చేసుకుంటా



టాలీవుడ్ నిర్మాతలు మెగాస్టార్ చిరంజీవిని మంగళవారం కలిశారు. ప్రస్తుతం పరిశ్రమలో నెలకొన్న పరిస్థితులను.. ఫెడరేషన్ సభ్యులు షూటింగ్‌లను బంద్ చేయడం వల్ల తలెత్తిన సమస్యలను వివరించారు. ఈ సమావేశంలో నిర్మాతలు చిరంజీవితో చర్చించిన విషయాలను, ఆయన స్పందనను మీడియాతో సి.కల్యాణ్ పంచుకున్నారు. "నిర్మాతలమందరం కలసి ప్రస్తుతం పరిశ్రమలో తలెత్తిన సమస్యను చిరంజీవికి వివరించాం. 'ఈ విధంగా షూటింగ్స్ ఆగిపోవడం బాధాకరం. నిర్మాతల వెర్షన్‌ను విన్నాను. ఫిల్మ్ ఫెడరేషన్ సభ్యుల వాదనలు కూడా విని తెలుసుకుంటాను. మరో రెండు మూడు రోజుల్లో పరిస్థితులు సద్దుమణుగుతాయేమో చూస్తాను. అప్పటికీ ఏ మార్పు లేకుంటే నేను కలుగజేసుకుంటా' అని చిరంజీవి చెప్పారు' అని సి.కల్యాణ్ పేర్కొన్నారు.



# ఆ రీల్‌కు 190కోట్ల వ్యూస్



బాలీవుడ్ నటి దీపికా పదుకోన్ ఇటీవల ఓ హోటల్ ప్రచారం కోసం రూపొందించిన యాడ్‌లో నటించారు. ఆ వీడియోను తన ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్టు చేశారు. ఈ వీడియో(రీల్)కు కేవలం 8వారాల్లోనే 190కోట్ల(1.9బిలియన్లు) వ్యూస్ వచ్చాయి. ఇదొక ప్రపంచ రికార్డు. ఇన్‌స్టాగ్రామ్‌లో ఇంతవరకు మరే వీడియోకు ఇన్ని వ్యూస్ రాలేదు. దీంతో, దీపిక ఫ్యాన్స్ సంతోషపడుతున్నారు. 200కోట్ల వ్యూస్ మార్క్‌ను అందుకోనున్న మొట్టమొదటి వీడియోగా ఇది రికార్డులెక్కబోతోందని కామెంట్లు పెడుతున్నారు. దీపికకు సోషల్ మీడియాలో 8కోట్ల మంది ఫాలోవర్లు ఉన్నారు. కాగా, హార్దిక్ పాండ్యా 'టేక్ ది షాట్' అన్న క్యాప్షన్‌తో పోస్టు చేసిన రీల్ 160 కోట్ల(1.6బిలియన్) వ్యూస్‌తో రెండో స్థానంలో ఉంది. ఇదిలా ఉండగా, యూట్యూబ్‌లో మాత్రం గంగ్నమ్ స్టైల్ పాటకు ఇప్పటివరకు ఏకంగా 560కోట్ల(5.6బిలియన్) వ్యూస్ వచ్చాయి.

# కొత్త పాత్రలతో డిస్నీ అదిరే సీక్వెల్..

## నవంబర్‌లో థియేటర్లలోకి జూటోపియా 2




వాల్ట్ డిస్నీ యానిమేషన్ స్టూడియోస్ అత్యంత ప్రతిష్టాత్మకంగా రూపొందిస్తున్న చిత్రం 'జూటోపియా-2' తమిళం, తెలుగు, హిందీ, ఇంగ్లీష్ భాషల్లో తెరకెక్కుతోంది. వచ్చే నవంబరు 28న ప్రపంచ వ్యాప్తంగా థియేటర్లలో విడుదలకానుంది. ఈ చిత్రం నుంచి ట్రైలర్‌తో పాటు పోస్టర్‌ను తాజాగా రిలీజ్ చేశారు. 2016లో వచ్చిన మొదటి భాగం ప్రపంచ వ్యాప్తంగా సూపర్‌హిట్ కావడంతో రెండో భాగంపై అంచనాలు పెరిగిపోయాయి.%ఈ సీక్వెల్‌లో కొత్త పాత్రలుగా గ్యారీ డిస్నేక్, నిబుల్స్, డాక్టర్ ఫజ్‌బై పరిచయమవుతున్నారు. ఆస్కార్ విజేతలైన జూరెడ్ బుష్, బైరన్ హోవార్డ్ దర్శకత్వం వహించారు. యవెట్ మెరినో నిర్మాణంలో వాల్ట్ డిస్నీ యానిమేషన్ స్టూడియోస్ రూపొందించిన 64వ యానిమేటెడ్ ఫీచర్ ఫిల్మ్‌గా నిలువనుంది. హ్యూమర్, ఎమోషన్, మిస్టరీతో కూడిన ఈ అడ్వెంచర్‌ను అభిమానులు థియేటర్లలో చూసేందుకు అమితాసక్తితో ఎదురుచూస్తున్నారు.

# దుల్కర్ కొత్త సినిమా




విలక్షణ నటుడు దుల్కర్ సల్మాన్ తెలుగులో నూతన దర్శకుడు రవి నేలకుదిటితో ఓ సినిమా చేయబోతున్నారు. హైదరాబాద్‌లో ఈ ప్రాజెక్టును ఘనంగా ప్రారంభించారు. ముహూర్తపు షాట్‌కు హీరో నాని క్లాప్ కొట్టారు. దర్శకుడు బుచ్చిబాబు సానా కెమెరా స్విచ్చాన్ చేశారు. కార్యక్రమంలో డైరెక్టర్ శ్రీకాంత్ ఓదెల తదితరులు పాల్గొన్నారు. ఈ చిత్రాన్ని ఎస్ఎల్‌వీ సినిమాస్ బేనర్‌పై సుధాకర్ చెరుకూరి నిర్మిస్తున్నారు. రెగ్యులర్ షూటింగ్ హైదరాబాద్‌లో ప్రారంభమైనట్లు చిత్రబృందం తెలిపింది.

# చిరంజీవి పుట్టినరోజున విడుదల




సత్యరాజ్ ప్రధాన పాత్రలో మోహన్ శ్రీవాత్సవ తెరకెక్కించిన చిత్రం 'త్రిబాణధారి బార్బరిక్'. దర్శకుడు మారుతి సమర్పణలో విజయ్‌పాల్ రెడ్డి అడిదెల నిర్మించారు. వశిష్ట ఎన్.సింహా, ఉదయభాను, ముఖ్య పాత్రలు పోషించారు. తాజాగా ఈ మూవీకి సంబంధించిన రిలీజ్ డేట్‌ను ప్రకటించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్‌లో సత్యరాజ్ మాట్లాడుతూ 'మెగాస్టార్ చిరంజీవి గొప్ప నటుడు. ఆయన పుట్టినరోజు సందర్భంగా ఈనెల 22న సినిమా విడుదలవుతుండటం ఆనందంగా ఉంది' అని అన్నారు.

# డేవిడ్ రెడ్డి.. అంటున్న మంచు మనోజ్!


## హిస్టారికల్ యాక్షన్ మూవీ




తెలుగు సినీ పరిశ్రమలో పరో ఆసక్తికరమైన చిత్రం తెర మీదకు వస్తోంది. తన విలక్షణ నటనతో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న హీరో మంచు మనోజ్ హీరోగా ఓ కొత్త చిత్రం రూపొందనుంది. ఇందుకు సంబంధించి తాజాగా మేకర్స్ అధికారిక ప్రకటిస్తూ ఓ పోస్టర్ రిలీజ్ చేశారు. పనిలో పనిగా డేవిడ్ రెడ్డి అంటూ సినిమా టైటిల్ సైతం రివీల్ చేశారు. ఈ సంవత్సరంతో హీరోగా 21 ఇయర్స్ పూర్తి చేసుకుంటున్న మనోజ్ యాదృశ్చికంగా ఇప్పుడు నటిస్తోన్న చిత్రం 21 వది కావడం విశేషం.డైలాగ్ కిగ్, వెటరన్ యాక్టర్ మోహన్ బాబుగారి కుమారుడిగా సినిమా పరిశ్రమలోకి అడుగుపెట్టిన ఆయన, చిన్నప్పుడే బాలనటుడిగా తన తొలి చిత్రాన్ని చేశాడు. ఆపై 2004లో దొంగ దొంగది చిత్రంతో పూర్తి స్థాయి హీరోగా కెరీర్ స్టార్ చేసి తనదైన స్టైల్, ఎనర్జీ, డైలాగ్ డెలివరీతో ప్రేక్షకులను మెప్పించడంలో మాంచి పేరు తెచ్చుకున్నారు. ఆపై బిందాస్, వేదం, పోటుగాడు, కరెంట్ తీగ, ఒక్కడు మిగిలాడు వంటి విభిన్నమైన చిత్రాల ద్వారా తాను కమర్షియల్, ఎమోషనల్, యాక్షన్ పాత్రలను సమర్థవంతంగా పోషించగల నటుడని నిరూపించుకున్నారు.

# షారుక్ ఖాన్‌కు.. అవార్డు ఎలా ఇస్తారు!

## జ్యూరీపై ఊర్వశి తీవ్ర విమర్శలు




దక్షిణాది సినీ ప్రేక్షకులకు ప్రత్యేకంగా పరిచయం చేయాల్సిన అవసరం లేని నటి ఊర్వశి . 80లలో కథానాయికగా తెలుగు, తమిళ, మలయాళ సినీ ఇండస్ట్రీలలో పెద్ద స్టార్లతో వరుస సినిమాలు చేసి అగ్ర కథానాయికగా ఓ వెలుగు వెలిగింది. ఇప్పుడు క్యారెక్టర్ నటిగా మారి అన్ని భాషల్లోనూ నటిస్తూ బిజీగా ఉంది. అయితే గత సంవత్సరం పార్వతి తిరువోతు )తో కలిసి లీడ్ రోల్స్‌లో నటించిన మలయాళ చిత్రం ఉళ్ళొజుక్కు థియేటర్లలో విడుదలై సంచలన విజయం సాధించడంతో పాటు టాక్ ఆఫ్ ది కంట్రీ అయింది. ఆపై ఓటీటీలోనూ మంచి ఆదరనను దక్కించుకుంది. అందులో ఊర్వశి, పార్వతిల నటనకు విమర్శకుల నుంచి విశేషంగా ప్రశంసలు సైతం లభించాయి.%అయితే.. ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన 71వ జాతీయ అవార్డులలో ఈ సినిమాకుకు ఉత్తమ చిత్రంగా, ఇందులో లీడ్ రోల్లో నటించిన ఊర్వశికి ఉత్తమ సహాయ నటి అవార్డును కమిటీ ప్రకటించింది. అయితే ఈ అవార్డుల తీరుపై నటి ఊర్వశి ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇటీవల ఓ మీడియా ఛానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో జాతీయ అవార్డులపై ఆమె మాట్లాడుతూ.. తనకు ఉత్తమ సహాయ నటి అవార్డు ఎలా ఇచ్చారంటూ జ్యూరీని క్వశ్చన్ చేశారు. అసలు సహాయనటి అంటే ఏమిటో జ్యూరీ చెప్పాలని, ఉళ్ళొజుక్కు చిత్రంలో నా నటనను ఏ పద్దతిలో కొలిచారు,

